APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 03-01-2025 | సంపుటి : 15 | సంచిక : 173 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు 3లో



వరాహ అవతారంలో రామయ్య 3లో

## అందరి జాతకాలు సీఎం చేతిలో!

- ఎమ్మెల్యేలు, మంత్రులకు రేవంత్‌రెడ్డి హెచ్చరికలు
- తాను మారానని అందరూ మారాలని సలహాలు
- గత ప్రభుత్వం చేయని పనులెన్నో మనం చేశాం
- లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రతి ఎమ్మెల్యే, మంత్రి జాతకాలు తన దగ్గర ఉన్నాయంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. ప్రతి ఒక్కరూ మరింత మెరుగ్గా పనిచేయాలన ఆయన సూచించారు. తెలం గాణ స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవు తోంది. ఈ క్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేలు, మంత్రులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**నేను మారాను.. మీరూ మారాలి**

ఈ సందర్భంగానే సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరి జాతకం తన దగ్గర ఉందన్నారు. తాను మారానని మిగిలిన నేతలు కూడా మారాలని కోరారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చలకు దారి తీస్తున్నాయి. ప్రజలకు మార్పు కోరుకుని కాంగ్రెస్‌కు అధికారం అందించారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందామని,


మిగతా 2వ పేజీలో...


## 32 అర్జున.. ఐదు ద్రోణాచార్య!



- క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం
- నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న
- డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్ ఎంపిక
- అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలకు చోటు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్-రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని





మిగతా 2వ పేజీలో...

## బాలికల హాస్టల్ బాత్రూమ్‌లో కెమెరాలు

- వెంటిలేటర్‌పై వేలిముద్రల కలకలం
- సీఎంఆర్ కాలేజీలో అసలేం జరిగింది
- రాత్రి వేళ హాస్టల్ వైపు అబ్బాయిలొస్తున్నారని ఫిర్యాదు
- హాస్టల్ దగ్గర సరైన సెక్యూరిటీ లేదన్న అమ్మాయిలు
- హాస్టల్ బాత్రూమ్ వెంటిలేటర్‌పై చేతి గుర్తులు ఏంటి?
- వీడియో రికార్డింగ్ వంట చేసే వారి పనేనా?




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మేడ్చల్ లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఉద్రికత్త కొనసాగుతోంది. గర్ల్స్ హాస్టల్ బాత్రూమ్ లో కెమెరాలు పెట్టి వీడియోలు రికార్డ్ చేశారనే ఆరోపణలుసంచలనంగా మారాయి. ఈ వ్యవహారంపై కాలేజీలో చదువుతున్నవిద్యార్థులు ఆందోళన కు దిగారు. బాత్రూమ్స్ లో తాము స్నానాలు చేస్తుండగా ఫోన్ లో వీడియోలు తీస్తున్నారన్న అనుమానాలు వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళనకు విద్యార్థి సంఘాలు మద్దతు పలికాయి. ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ విద్యార్థి నాయకులు కాలేజీ ముందు ఆందోళన చేపట్టారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**వీడియో రికార్డింగ్ వంట చేసే వారి పనేనా?**

కాలేజీలోని బాలికల వసతి గృహం వాష్ రూమ్స్ లో కెమెరాలు ఏర్పాటు చేశారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. హాస్టల్ లో వంట చేసే సిబ్బందిపైనే స్టూడెంట్స్ అనుమానం

మిగతా 2వ పేజీలో...

# రేవంత్ సర్కారు భారీ స్కాం!

## రెండు రోజుల్లో వివరాలు బయటపెడతా : ఏలేటి

- బీజేపీఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి సంచలనాత్మకమైన వ్యాఖ్యలు
- రాష్ట్రంలో వేలాది కోట్ల రూపాయల కుంభకోణాలు
- తన వద్ద ఆధారాలున్నట్లు మహేశ్వర్‌రెడ్డి వెల్లడి
- సీఎం సినిమా డైలాగులు కొడుతున్నారంటూ సెటైర్లు
- గత ఏడాదంతా ఎగవేతల సంవత్సరమని ఎద్దేవా
- రైతు భరోసాకు దరఖాస్తులంటే రైతులను మోసగించడమే!
- రైతుభరోసాపై కమిటీ ఏర్పడి 4, 5 నెలలైనా విధివిధానాలేవి?
- రైతుభరోసా, కౌలురైతులకి కాంగ్రెస్ బాకీ రూ.35 వేల కోట్లు
- ఇప్పటి వరకు సర్కారు చేసిన అప్పు రూ.1,38,117 కోట్లు
- మరో 30 వేలకోట్ల అప్పులు తెచ్చే యోచనలో సర్కారు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. గత ఏడాది అంతా ఎగవేతల నామ సంవత్సరంగా ముగిసిందని కనీసం కొత్త సంవత్సరమైనాఇచ్చిన హామీల ను గుర్తు తెచ్చుకుని నెరవేర్చాలని అన్నారు.గురువారం నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఏలేటి రాష్ట్రంలో వేల కోట్ల రూపా-యల కుంభకోణాలు జరుగుతున్నాయని మరో రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కుంభకోణాన్ని బయట పెట్టబోతున్నానని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్కామ్ లకు సంబంధించి నాకు చాలా ఆధారాలు దొరికాయని ఇందులో మంత్రుల హస్తం కూడా ఉందని పూర్తి ఆధారాలతో అన్ని వివరాలు బయట పెడతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సినిమా డైలాగులు బాగానే కొడతున్నారని విమర్శించారు.

**దరఖాస్తులంటే రైతులను మోసం చేయడమే!**

రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేయకుండా

మిగతా 2వ పేజీలో...

## దర'కాస్తు' చేస్తేనే!

- రైతు భరోసాపై సర్కారు నిర్ణయం
- 14 నుంచే పంపిణీకి ప్రయత్నం
- ఈ నెల 5 నుంచి అర్జీలకు ఛాన్స్
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



**హైదరాబాద్, నీలగిరివార్త :**
రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రా-యపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,



## అమరావతికి రూ.2,733 కోట్లు

- అభివృద్ధికి ఏపీ సర్కారు కేటాయింపు
- ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఓకే
- మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టులు
- తిరుపతి ఈఎస్ఐ 100 పడకలకు పెంపు
- 14 అంశాల ఎజెండాలకు ఏపి క్యాబినెట్ ఆమోదం



**అమరావతి - నీలగిరివార్త :**
అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఏపి కేబినేట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు

మిగతా 2వ పేజీలో...

## రైతు భరోసాపై షరతులా..?

### సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని



అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం

మిగతా 2వ పేజీలో...

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

- ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా




చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన

మిగతా 2వ పేజీలో...

## ఖజానా ఖాళీ చేసిన బీఆర్ఎస్ సర్కారు

- ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది
- పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రి పొన్నం

**సిద్దిపేట- నీలగిరివార్త :**
పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా




పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు

మిగతా 2వ పేజీలో...

## రైతుబంధు సాయంపై మీనమేషాలు

- రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు
- కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల



3లో

## ఈ సారి రేవంత్ ఇంట్లో!

- రెడీ అయిన టాలీవుడ్ పెద్దలు
- హైదరాబాద్ ఇంటర్నేషనల్ సినిమా హబ్ చేసేందుకు ఏంచేయాలి
- ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లేందుకు దిల్ రాజు అధ్యక్షతన కమిటీ
- ఆన్‌లైన్ టికెట్ ద్వారా బ్లాక్ టికెట్ దందాకు చెక్ పెట్టే ఆలోచన
- బెనిఫిట్ షోలకు అనుమతి ఉంటుందా? లేదా? దానిపై క్లారిటీ
- భారీ బడ్జెట్ సినిమాల టికెట్లధరలు బెనిఫిట్ షోలకు ప్రయత్నం?



2లో

# తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

## దీప్తి జివాంజికి సీఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహు-మతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# అందరి జాతకాలు సీఎం చేతిలో!

మొదటిపేజీ తరువాయి..
కష్టపడి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుదా మని తెలిపారు. ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

### సీఎం చేతిలో సర్వే రిపోర్టులు

నేను మారాను మీరు మారండి ఇవాళ మంత్రులు అందరికి నేనే ఫోన్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పినా ఎమ్మెల్యేల పని తీరు ప్రోగ్రెస్‌పై సర్వే రిపోర్టులు నా దగ్గర ఉన్నాయి. నా ప్రోగ్రెస్ రిపోర్ట్ కూడా తెప్పించా! అందరికీ ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తా! ప్రజలకు అందరూ అందుబాటులో ఉండండి. ఏడాది పాలనలో మనకు తెలిసి తప్పు చేయలేదు. తెలియకుండా జరిగిన తప్పులపై చర్యలు తీసుకున్నాం. ఏడాది పాలన అనుభవాలు వచ్చే నాలుగేళ్లకు ఉపయోగపడతాయి అని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్ వాడి డీలర్ల నియామకంలో పార్టీ నాయకులకు అవకాశం ఇవ్వండని ఓ మంత్రి సీఎంను కోరారు. కాగా ఆన్లైన్‌లో దరఖాస్తులు తీసుకుని పారదర్శకం గా నియామకాలు చేయకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న సిఎం రేవంత్ వివరించారు.

### గత ప్రభుత్వం చేయని పనులెన్నో...

ఉపాధ్యాయుల నియామకం ప్రమోషన్‌ల విషయంలో ఎందుకు వచ్చిన లొల్లి అనుకుని గత ప్రభుత్వం ఏమీ చేయలేదు. కానీ మనం ఎవరికి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా చేశాం. ఇకపై పార్టీ నాయకులకు ఎక్కువ సమయం కేటాయిస్తా! మీరు నన్ను ఏవిధంగా అనుకుంటారో? మిమ్మల్ని మీ కింది నాయకులు అలాగే అనుకుంటారు. స్థానిక సంస్థల ఎన్నికలు మనకు చాలా కీలకం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం గెలిచి తీరాలి. అందుకు అనుగుణంగా ప్లాన్ చేసుకోండి. క్షేత్ర-స్థాయిలో ఏం జరుగుతుంది అనే సమాచారం నా దగ్గర ఉంది. మార్పు కోసం మనకు ప్రజలు అధికారం ఇచ్చారు. మాట నిలబెట్టుకుందాం. కష్టపడి పనిచేద్దాం. మరింత పట్టుదలగా పనిచేయండి. ప్రభుత్వం పై ప్రజల్లో సానుకూల వాతావరణం ఏర్పడాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలు గుర్తించారు. ప్రభుత్వ ఇబ్బందులను అర్థం చేసుకుంటున్నారు. సమస్యలను అధిగమించేందుకు బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి. మరింత చిత్తశుద్ధి పనిచేద్దాం. లోకల్ బాడీ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయండి. ప్రతిఒక్కరు పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని తెలిపారు.

# రైతు భరోసాపై షరతులా..?

మొదటిపేజీ తరువాయి..
చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3న ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు.

# ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

యాదాద్రి భువనగరి- నీలగిరివార్త : మన బియ్యానికి విదేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. అక్కడి ప్రభుత్వాలు దిగుమతికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో యాదాద్రి జిల్లా నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి కానున్నాయి. ఈ మేరకు బియ్యం పంపించడానికి జిల్లాలోని నాలుగు మిల్లులు అంగీకరించాయి. మిల్లుల నుంచి కాకినాడ పోర్ట్ వరకూ బియ్యాన్ని లారీలో పంపిస్తారు. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు తరలిస్తారు. బియ్యం కోసం గతేడాది ఫిలిప్పీన్స్ దేశం.. సర్కారును సంప్రదించింది. దీంతో ఆ దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ అప్పట్లోనే చర్చించారు. బియ్యంలో నూక 5 శాతానికి మించకుండా ఎగుమతి చేయాలని ఆ దేశం కోరడంతో రాష్ట్రం నుంచి లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పింది. పౌరసరఫరా శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ సమావేశం ఏర్పాటు చేసి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసే విషయంలో మిల్లర్లతో చర్చలు జరిపారు. జిల్లాలోని కాదంబరీ, యాదాద్రి, మల్లికార్జున, విద్య మిల్లుల్లోని బియ్యాన్ని లారీల ద్వారా కాకినాడ పోర్టు వరకూ తరలిస్తారు. అక్కడి నుంచి ఓడల ద్వారా ఫిలిప్పీన్స్?కు పంపిస్తారు. 10 వేల టన్నులను ఫిలిప్పీన్స్?కు పంపించడానికి ఓకే చెప్పాయి. అయితే సీఎంఆర్‌కు 25 శాతం నూకను ప్రభుత్వం అంగీకరించేది.. ఇప్పుడు 5 శాతం నూకతోనే బియ్యం పంపించాల్సి ఉంటుంది.

# ఈ సారి రేవంత్ ఇంట్లో!

- రెడీ అయిన టాలీవుడ్ పెద్దలు
- హైదరాబాద్ ఇంటర్నేషనల్ సినిమా హబ్ చేసేందుకు ఏంచేయాలి
- ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లేందుకు దిల్ రాజు అధ్యక్షతన కమిటీ
- ఆన్‌లైన్ టికెట్ ద్వారా బ్లాక్ టికెట్ దందాకు చెక్ పెట్టే ఆలోచన
- బెనిఫిట్ షోలకు అనుమతి ఉంటుందా? లేదా? దానిపై క్లారిటీ
- భారీ బడ్జెట్ సినిమాల టికెట్లధరలు బెనిఫిట్ షోలకు ప్రయత్నం?



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మరోసారి సినిమా పరిశ్రమ పెద్దలు భేటీ కానున్నారా? అంటే అవుననే సమాధానంవినపడుతోంది తెలంగాణ ప్రభుత్వంతో ఇటీవల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సినిమా పరిశ్రమ పెద్దలు బేటి అయ్యారు. ఈ భేటీ తర్వాత ప్రముఖ నిర్మాత తెలంగాణ ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ దిల్ రాజు ఆసక్తికర కామెంట్స్ చేశారు. మరోసారి సినిమా ప్రముఖుల భేటీ ఉంటుందని ఆయన ప్రకటించారు. సినిమా హబ్ గా హైదరాబాద్ డెవలప్ కావాలంటే ఏం చేయాలో? దానికి ఏం అవసరాలు ఉన్నాయో? ప్రతిపాదనరూపంలో తన ముందుకు తీసుకురావాలని రేవంత్ రెడ్డి కోరినట్టు దిల్ రాజు వివరించారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు టాలీవుడ్ నుంచి ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్ళాలి అనే అంశాలపై సినిమా పరిశ్రమంలో చర్చ జరుగుతుంది. అయితే ఇప్పటివరకు వస్తున్న వార్తలు ప్రకారం ఎప్పటినుంచో ప్రచారంలో ఉన్న కొన్నిప్రతిపాదనల్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లేందుకు దిల్ రాజు అధ్యక్షతన ఒక కమిటీ రెడీ అయింది. అందులో స్టార్ హీరోల సినిమాల రిలీజ్ సమయంలో బ్లాక్ టికెట్ దందానుఆపేందుకుప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరనున్నట్లు తెలుస్తోంది. ఆన్లైన్ టికెట్ ద్వారా బ్లాక్ టికెట్ దందాకు చెక్ పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆన్లైన్ టికెట్ విధానాన్ని అన్ని ప్రాంతాల్లోనూ అమలయ్యేలా దశలవారీగా చర్యలు చేపట్టాలని ఈ విధానం అమలు కోసం డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ పరంగా ఒక నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. ప్రభుత్వ పరిధిలోనే డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ విధానాన్ని తీసుకొస్తే బాగుంటుందనేలా చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. దానితో పాటుగా ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న మరోక విషయం హైదరాబాద్ ను ఇంటర్నేషనల్ సినిమా హబ్ గా చేయడానికి ఏం చేయాలనే దానిపై సీఎం సినిమా వాళ్ళని కోరారు రేవంత్. దీనితో దీనికి సంబంధించి కూడా పలు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. స్టార్ హీరోలు, భారీ బడ్జెట్ సినిమాల టికెట్లధరలుబెనిఫిట్ షోలకు వెసులు బాటు ప్రస్తావన వంటివి ప్రభుత్వం ముందు ఉంచడానికి టాలీవుడ్ మరోసారిరెడీఅయింది. ఐతేసంక్రాంతి తర్వాత ఈ భేటీ జరగనున్నట్లు సమాచారం. అయితే భారీ బడ్జెట్ సినిమాలు త్వరలో రిలీజ్ కు రెడీ అవుతున్న నేపథ్యంలో ఏం చేయాలి ఏంటి అనే దానిపై దిల్ రాజు కూడా చర్చలు జరుపుతున్నారు. సంక్రాంతి కానుకగా దిల్ రాజునిర్మాతగా రెండు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. వీటికి బెనిఫిట్ షోలకు అనుమతి ఉంటుందా?లేదా?అనే దానిపై క్లారిటీ లేదు. టికెట్ ధరల పెంపు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంతవరకు అంగీకరిస్తారనే దానిపై కూడా స్పష్టత రావటం లేదు. ఈసారి ఈ భేటీ రేవంత్ రెడ్డి ఇంట్లో జరగనుంది.

# రేవంత్ సర్కారు భారీ స్కాం!

మొదటిపేజీ తరువాయి..
ఇప్పుడు కమిటీల పేరుతో ప్రభుత్వం సమయం వృథా చేస్తోందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రైతు భరోసా గత ఖరీఫ్ లో ఇవ్వలేదు. ఇప్పుడు రబీ సీజన్ లో అయినా ఇస్తారా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తామని మాట ఇచ్చారు. ఆ మాట ఇచ్చి డిసెంబర్ 28 తోనే ఏడాది దాటిపోయిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను అడ్డుకునేది ఎవరు? ఆ డబ్బులు మరెవరికైనా కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు దాచారా? అని ప్రశ్నించారు. రైతు భరోసాపై కమిటీ ఏర్పాటు చేసి 15 రోజుల్లో నివేదిక ఇస్తామన్నారు ఈ కమిటీ ఏర్పడి 4, 5 నెలలు దాటినా విధివిధానాలు ఎందుకు ఇవ్వలేక పోయింది. ఎల్లుండి జరగబోయే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కౌలురైతులు యజమానితో మాట్లాడుకోవాలని చెప్పడం సిగ్గుచేటని కౌలు రైతులకు 12వేలు ఇవ్వకుండా ఎగ్గొట్టాలనే కదా కాంగ్రెస్ ఆలోచన అన్నారు. రైతు భరోసాకు సంబంధించి 3 రోజులపాటు దరఖాస్తులు తీసుకుంటామని కాంగ్రెస్ చెప్పడం మోసం చేయడమే నని, గత ప్రభుత్వం అందరికీ రైతుబంధు ఇచ్చింది. అదే రీతిలో రైతు భరోసా ఇవ్వొచ్చు కదా? లేదా మీ విధివిధానాలు ఏంటో చెప్పకుండా కాలం వెళ్లదీస్తే ఎలా?అని నిలదీశారు కౌలు రైతులకు మొండి చేయి చూపకండి. వారిని గుర్తించి ఐడీకార్డులు ఇవ్వాల న్నారు. రైతు భరోసా, కౌలు రైతులకు ఇవ్వాల్సిన మొత్తం రూ. 35 వేల కోట్లు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు. రైతు భరోసా ఇవ్వాలంటే ఒక్క సీజన్ కు రూ. 23 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఇక రెండు సీజన్లకు కలిపి రూ. 46వేల కోట్లు బకాయి ఉంది. కానీ సర్కార్ బడ్జెట్‌లో 15 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. మిగతా సొమ్ము ఎలా ఇస్తారో? కాంగ్రెస్ సర్కార్ సమాధానం చెప్పాలన్నారు. ఉపాధిహామీ కూలీలకు కూడా ఏడాదికి 12 వేలు వారి ఖాతా ల్లో వేస్తామన్నారు. కేబినెట్ మీటింగ్ ఎజెండాలో దీన్ని పెట్టాలన్నారు.

### ఇప్పటి వరకు రూ.1,38,117 కోట్ల అప్పు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 390 రోజులు అయిందని ఇప్పటి వరకు 1,38,117 కోట్ల (1.38 లక్షల కోట్ల) రూ-పాయలు అప్పు తెచ్చిందని ఏలేటి ఆరోపించారు. రోజుకు 354 కోట్ల అప్పు గంటకు 14 కోట్ల 70 లక్షల అప్పు చేస్తోందన్నారు. ఎఫ్ఆర్ బీఎం పరిధి దాటి అప్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని సైతం కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. 30 వేల కోట్ల కోసం 400 ఎకరాల భూమిని అప్పు తనఖా పెట్టిందని మరో 30 వేల కోట్ల అప్పు కోసం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆరోపించారు. బాండ్ల రూపంలో మరో 30 వేల కోట్ల అప్పులు తేవాలని చూస్తోందన్నారు. అంత అప్పులు తెచ్చి ఎవరికి ఇచ్చారు? 20 వేల కోట్లను మాత్రమే రుణమాఫీకి కేటాయించారు. 1,18,000 వేల కోట్లు ఎవరి కోసం ఖర్చు చేశారని నిలదీశారు.
ఈ డబ్బంతా బడా గుత్తేదారులకు చెల్లించేందుకు ఖర్చు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కమీషన్ల కోసం సామాన్యులను ఇబ్బందులు పెడుతున్నారా?
అని మండిపడ్డారు. రైతులు లేని ప్రాంతాల్లో మాత్రమె కాంగ్రెస్ గెలిచింది. కానీ గెలిచాక వారికే కాంగ్రెస్ పంగనామాలు పెట్టిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి.
దీనికి సంబంధించిన విధివిధానాలు ఏమైనా సిద్ధం చేశారా? దీనికి సంబంధించిన విధివిధానాలు ఏమైనాసిద్ధం చేశారా?అంతమందికి ఎలా ఇస్తారో? సమాధానం చెప్పాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంక్రాంతి వరకు 4 లక్షల మందికి ఇండ్లు ఇస్తామని చెప్పారు. ఎలా సాధ్యమో? చెప్పాలన్నారు. లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారు? మంత్రి సమాధానం చెప్పాలన్నారు. రుణమాఫీ అవ్వని రైతులకు మాఫీ చేయాలి కేబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకోవాలన్నారు.

# అమరావతికి రూ.2,733 కోట్లు

మొదటిపేజీ తరువాయి..
ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ ర్ఫి÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ.80 కోట్ల పెట్టుబడులకు ఆమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ఎస్ఐపిబి ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

# 32 అర్జున.. ఐదు ద్రోణాచార్య!

మొదటిపేజీ తరువాయి..
అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై



జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)
స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్యశ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్) మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్) రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అథ్లెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న
వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.



# భారతీయ జనతా పార్టీకి భారీ షాక్

## బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ బాత్రూమ్‌లో కెమెరాలు

మొదటిపేజీ తరువాయి..
వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు అనుమానితులను విచారించారు. హాస్టల్ సిబ్బందిపై అమ్మాయిలు పలు ఆరోపణలు చేశారు. రాత్రి సమ-యంలో హాస్టల్ వైపు అబ్బాయిలు వస్తున్నారని ఫిర్యాదు చేశారు. గర్ల్స్ హాస్టల్ దగ్గర సెక్యూరిటీ లేదని, రాత్రి వేళ అబ్బాయిలు వస్తున్నారని ఆందోళన. అలాగేహాస్టల్ దగ్గర సరైన సెక్యూరిటీ లేదన్నారు. లేడీస్ హాస్టల్ కు, వర్కర్స్ కు ఉండే ప్లేస్ కి మధ్య అడ్డుగోడ లేదని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశా-రు. తాము ఫిర్యాదు చేసినాతమనేతప్పు పడుతున్నారని స్టూడెంట్స్ వాపోయారు. ఈ కేసులో పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. సెల్ ఫోన్లలోని డేటా ఆధారంగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

మొదటిపేజీ తరువాయి..
తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందన్ని÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.



# ధర'కాస్తు' చేస్తేనే!

మొదటిపేజీ తరువాయి..
శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశం లో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# ఖజానా ఖాళీ చేసిన బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..
భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ భూ సేకరణపై సమీక్ష

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**
మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు



ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు సాయంపై మీనమేషాలు

- రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు
- కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

**నిజామాబాద్- నీలగిరివార్త :**
సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి



జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యయహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైంద న్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే చేసి చేతులు దులుపుకు న్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామన్న హామీ ఏడాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబం ధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సం క్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది.రైతుభరోసా విధివిధానాల ఏమిటో చెప్పడం లేదన్నారు.

# ప్రతి ఒక్కరి ఆశ, ఆకాంక్ష నెరవేరాలి

- నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో నూతన సందడి

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**
ప్రతి ఒక్కరి ఆశ.... ఆకాంక్ష నెరవేరాలని, అందరీ జీవితాల్లో నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని దేవుణ్ణి కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సందడి నెలకొంది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సహా ఇతర జిల్లా ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులు, వివిధ హెరీదాల్లో పనిచేస్తున్న



పోలీసు అధికారులు, రాజకీయ, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మంత్రిని కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు మీడియా సంస్థలు, సంఘాలు, వ్యాపార సంస్థలకు చెందిన డైరీలను, క్యాలండర్ లను పొంగులేటి ఆవిష్కరించారు.

# మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్ రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధవవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం



ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# పరాహ అవతారంలో రామయ్య

**భద్రాచలం, నీలగిరివార్త :** దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామి వారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకులు



ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.

# 8 నుంచి గీసుకొండలో రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నీ

**ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ సత్య శారద**

**వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త :**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం గీసుకొండ మండలంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సీనియర్స్ కోకో టోర్నమెంట్ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో పాల్గొని ఏర్పాట్లు పక్క గా నిర్వహించాలని సంబంధిత అధికారులను అదేశించడమైనది రాష్ట్ర స్థాయి కోకో టోర్నమెంట్ ను జనవరి 8 ,9 ,10, 11 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్స్ కోకో టోర్నమెంట్ కు దాదాపు 500 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని, వారికి కావలసిన మౌళిక సదుపాయాల ఏర్పాటుకు చేయుటకు డి ఆర్ ఓ విజయ లక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్ గీసుకొండ ఎమ్మార్వో



రియాజుద్దీన్ , జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్య వాణి ,వరంగల్ జిల్లా కో కో అసోసియేషన్ సెక్రటరీ ,వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ , గీసుకొండ స్పెషల్ ఆఫీసర్ సురేష్ తదితర అధికారులతో సమీక్షించి త్రాగునీటి వసతులు శానిటేషన్, హాస్టల్ సౌకర్యం కల్పించుట తదితర అంశాల పై సమీక్షించారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటా రాంబాబు పాల్గొన్నారు.

# కరాటే పోటీలు ప్రారంభం

గురువారం జిల్లా స్థాయి కరాట పోటీలను ప్రారంభించిన. అర్జున్ అవార్డుకు ఎంపికైన జీవంజీ జీప్తికి. శుభాకాంక్షలు తెలియజేసిన. మాజీ శాప్ డైరెక్టర్. రాజనాల శ్రీహరి.

- వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త.




# మహిళా శక్తి క్యాంటీన్ లాభదాయకంగా నడపాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డిమాండ్‌కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి
- కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు పెట్టాలి
- కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**
ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి పరిశీలించి క్యాంటీన్ లో కూర్చొని టీ త్రాగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, క్యాంటీన్ నిర్వాహకులతో, డిఆర్డిఓతో మాట్లాడుతూ, ఇందిరా మహిళా క్యాంటీన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు



పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో కలెక్టరేట్ ఉద్యోగుల డిమాండ్ ప్రకారం మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, రుచిపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటు లోటుపాట్లు లేకుండా క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు రెండవ అంతస్తులో క్యాంటీన్ ఉన్నట్లు తెలిసే విధంగా కలెక్టరేట్ ఆవరణలో, బస్ స్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చొని తినే విధంగా సూచించాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొవుద్దీన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరిలో ఆనందం నిండాలి

- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి
- జిల్లా ప్రగతికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**
నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కేకును కట్ చేసారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం లో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు



విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, అభివృద్ధి చర్యలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు కొంత సమయం నడవాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను పక్కాగా పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కగా నిర్వహించుకోవాలని ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ ప్లేస్ చూడండి!

- అధికారులతో మేయర్ గుండు సుధారాణి
- పారిశుధ్య వాహనాల పార్కింగ్‌పై సూచనలు
- జీడబ్ల్యుఎంసీ ఆవరణలో ఆకస్మిక తనిఖీలు

**వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త :**
పారిశుద్ధ్య వాహనాలను నిలపడానికి పార్కింగ్ స్థలాన్ని గుర్తించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో వివిధ విభాగాల వింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ స్టేడియం సమీపం లో నిర్మించ తలపెట్టిన స్విమ్మింగ్ పూల్ పనులను3 నెలల్లో పూర్తి చేసేలా చూడాలని, పారిశుద్ధ్య వాహనాల ను నిలపడానికి పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని ఇందుకోసం బల్దియా ఆవరణ లో లాండ్రోమాట్ తో పాటు ప్రధాన కార్యాలయానికి సమీపంలోని అనువైన ప్రదేశాలను గుర్తించాలని, వాహనాలను మంచి స్థితిలో శుభ్రం గా ఉంచడానికి ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లు, పార్కింగ్ ప్రాంతాల కు సమీపంలో గుర్తించబడిన పారిశుద్ధ్య



వాహనాలను శుభ్రపరిచే స్థలాన్ని ఎంపిక చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ఆవరణ లో గల బహిరంగ ప్రదేశాల్లో పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని హెచ్ ఓ ను ఆదేశిం చారు. పాత తుప్పు పట్టిన దెబ్బతిన్న వాహనాలను స్క్రాప్ కింద అమ్మకానికి టెండర్ లు పిలవాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. బల్దియా కార్యాలయ ఆవరణ లో మేయర్ ఆకస్మిక తనిఖీలు. అంతకుముందు బల్దియా ప్రధాన కార్యాల యం ఆవరణలో మేయర్ ఆకస్మిక తని ఖీలు నిర్వహించారు. ఇండోర్ స్టేడియం సమీపంలో నూతనం నిర్మించనున్న స్విమ్మింగ్ పూల్ ప్రాంతాన్ని, ప్లానిటోరి యం ఏరియాతో పాటు తాత్కాలిక మరు గు దొడ్లుగా ఏర్పాటు చేయనున్న టాయి లెట్ బస్‌లను పరిశీలించి వాటి స్థితిగతు లను సిఎంహెచ్ ఓ ను అడిగి తెలుసుకు న్నారు. కాకతీయ మ్యూజికల్ గార్డెన్ కు ఎదురుగా ఉన్న బల్దియా స్థలంలో పచ్చద నాన్ని ఏర్పాటు చేయాలని హెచ్‌ఓను ఆదేశించారు. ఇదే ప్రాంతం లో వినా యక విగ్రహాలను తయారు చేయ దానికి నిర్మించిన షెడ్డు ను మేయర్ పరిశీ లించారు. అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్ లక్ష్మ రెడ్డి డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు యూత్ కాంగ్రెస్ పునాది

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- చీకటి కార్తీక్‌కు మంత్రి అభినందనలు

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**
కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కృషి అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా మంత్రి పొంగులేటిని ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. తొలుత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకుడు చీకటి కార్తీక్ కి సూచించారు.



# మంత్రి ఉత్తమ్‌ను కలిసిన రావెళ్ల కృష్ణారావు

**నేలకొండపల్లి, నీలగిరివార్త బ్యూరో:**
రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ...రాష్ట్రం గత పాలకుల వల్ల పది సంవత్సరాలు అభివృద్ధి పనులు కుంటూ పడ్డాయని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పాలన రాష్ట్రంలో వచ్చిన సంవత్సరానికే మార్పు వచ్చిందని అభివృద్ధి పనులు ముందుకు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావెళ్ళ కృష్ణారావును అభినందించారు.



# రేపు ఖమ్మంకు కేఏ పాల్ రాక

**సర్పంచ్‌లు, మేధావులతో ఆత్మీయ సదస్సు**

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**
ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ రేపు ఖమ్మం రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామపంచా యతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్లు చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు. ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం సర్పంచులు, మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ సామాజికవర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నిబద్ధతగల కమ్యూనిస్టు బర్ధన్ : బాగం

**వర్ధంతి సందర్భంగా ఘన నివాళి**

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**




తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలో పేదల అభ్యున్నతి కోసం పనిచేసిన బర్ధన్ నిబద్దగల కమ్యూనిస్టు అని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. యువజన, విద్యార్థి ఉద్యమం నుంచి భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శివరకు అంచెలంచలుగా ఎదిగిన బర్ధన్ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహెరీన్నతుడన్నారు. సి.పి.ఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ కమ్యూనిస్టు ఎ.బి. బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్భవన్లో బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ మతోన్మాదులకు కేంద్రంలో ఉన్న నాగపూర్ ప్రాంతంలో విద్యార్థి దశలోనే వామపక్ష ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారని ముఖ్యంగా శ్రమజీవులు పడుతున్న కష్టాలకు తగిన ఫలితం దక్కాలని ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని ప్రారంభించి బలోపేతం చేశారన్నారు. నిరంతరం శ్రమ జీవిగా పేరొందిన బర్ధన్ ఎ.ఐ.టి.యు.సి. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, శాసనసభ్యునిగా పనిచేశారని ఆయన తెలిపారు. బర్ధన్ నిరంతరం వామపక్ష ఐక్యతను కోరుకునేవారని చివరికంటా కమ్యూనిస్టుల శక్తుల పునరేకీకరణ కోసం ఆయన పనిచేశారన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యదర్శిగా పలు రాష్ట్రాలలో కమ్యూనిస్టుపార్టీని విస్తృత పర్చడానికి బర్ధన్ తీవ్రంగా కృషి చేశారని హేమంతరావు తెలిపారు. పార్టీ శతవసంతాల వేళ్ళ బర్ధన్ ఆశయాలకు పునరంకితం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. వామపక్ష శక్తుల ఐక్యత, ప్రజా పోరాటాలే బర్ధన్కు సరైన నివాళీ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, మందా వెంకటేశ్వర్లు, పోటు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు మంత్రి సీతక్క నివాళి

**ములుగు, నీలగిరివార్త :**



గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ క్రాస్ రోడ్డు ఎదుట ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని సంతాప సభ ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భ- ముగా సీతక్క మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్‌లో 1932లో జన్మించారు. పంజాబ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తయ్యాక కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తిచేశారు. మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భారత ప్రధానిగా పనిచేశారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వంలోని ఎన్డీయేపై కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ఆయన తొలిసారిగా 2004లో భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2009 నుంచి 2014 వరకు రెండోసారి పదవిలో కొనసాగారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 1991-1996 మధ్య మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా కూడా పనిచేశారు. పీవీ నరసింహారావును ఆర్థిక సంస్కరణల పితామహునిగా భావిస్తారు. పీవీ విధానాల అమలులో మన్మోహన్ సింగ్ గారు కీలక పాత్ర పోషించారు. భారత్‌కు 13వ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన అనేక బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించారు. 1982 నుంచి 1985వరకు రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా పనిచేశారు. 1985 నుంచి 1987 వరకు ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1991లో- యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆర్థికమంత్రిగా పీవీ నరసింహరావు నామినేట్ చేసే సమయానికి మన్మోహన్ సింగ్ యూజీసీ చైర్మన్‌గా ఉన్నారు. 1991 జూన్‌లో కేంద్రమంత్రి బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్ సింగ్ అదే ఏడాది అక్టోబరులో రాజ్యసభ ఎంపీ అయ్యారు. అస్సాం నుంచి వరుసగా ఐదుసార్లు రాజ్య సభఎంపీగా పనిచేశారు. 2019లో ఆయన రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారు. ఇంగ్లీషు, ఉర్దూలో అనర్గళంగా మాట్లాడగల మన్మోహన్ సింగ్ గారు మేధావిగా గుర్తింపు పొందారు. మన్మోహన్ సింగ్ భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. వారి మరణం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది అని, వారి మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. అలాగే దేశంలో ఆధార్ కార్డు వ్యవస్థను, రేషన్ కార్డు వ్యవస్థను, ఆహార భద్రత చట్టం తీసుకొచ్చిన ప్రధాన వ్యక్తి మన్మోహన్ సింగ్ గారని, సోనియమ్మ ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరు- స్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ గారని అన్నారు. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలి అని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపు ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రు- ణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా కూడా నూతన సంవత్సరం సందర్భంగా రైతులకు అందిస్తాం అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా అందిస్తాం అని కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# నెహ్రూ కప్‌లో భద్రాద్రి స్పోర్ట్స్, డార్క్ లెవెన్ జట్ల విజయం

**భద్రాచలం టౌన్, నీలగిరివార్త :**



భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి స్మారక ప్రైజ్ మనీ నెహ్రూ కప్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం నాడు జరిగిన పోటీలలో భద్రాద్రి స్పోర్ట్స్. భద్రాచలం. డార్క్ లేవన్ కొత్తగూడెం జట్లు విజయం సాధించాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 93 పరుగులు చేసి అంతా అవుట్ అయ్యారు. 94 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు 13 ఓవర్లలో 95 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ జట్టులోని రాకేష్ 33 పరుగులు, సురేష్ 14 పరుగులు సాధించారు. భద్రాద్రి స్పోర్ట్స్ జట్టులోని సాయి వరుణ్ మూడు ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని ప్రముఖ వ్యాపారవేత్త కేవన్ఆర్ మార్ట్ అధినేత నాగరాజు అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో కొత్తపేట జట్టుపై డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన డార్క్ లెవెన్ జట్టు 19 ఓవర్లలో 132 పరుగులు చేశారు. ఈ జట్టులోని గోపి 33 బంతుల్లో 48 పరుగులు, పవన్ 29 పరుగులు సాధించారు. 133 పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన కొత్తపేట జట్టు 16 ఓవర్లలో 95 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. ఈ మ్యాచ్లో మూడు వికెట్లు తీసిన శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.కె అజీమ్ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన కొండా దంపతుల కృషి

**వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త :**



మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా మురళీధర్ రావు , రాష్ట్ర అడవి పర్యావరణ శాఖ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ ఇరువురి ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లా స్టేషన్ రోడ్డు లోని కృష్ణ కాలనీలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ హై స్కూల్ లకు త్వరలో నూతన బిల్డింగ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకోనుంది గత ఆగస్టు నెలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హైస్కూల్ను తనిఖీ చేసిన మురళీధర్ రావు 70 ఏళ్లకు పైగా సేవలందిస్తుంది వస- త్తున్న ఆ విద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు కోడలు తరగతి గదులు మన్నికని కోల్పోయి పెచ్చులోడి వర్షపు నీటి నిల్వతో దుస్థితికి చేరుకున్న తీరును విద్యార్థులు పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకుని పాత బిల్డింగ్ స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి విద్యార్థుల కష్టాలను తొలగిస్తామని హామీ అప్పుడు ఇచ్చినారు. ఈ సమస్త పైన ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర అడవి పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు స్వ- యంగా దృష్టి సారించి కార్యచరణను ప్రారంభించారు ఇందుకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వార సమీకరించి త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకుగాను కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు జూనియర్ కాలేజ్ నిర్మాణానికి 4.5 కోట్లు హైస్కూల్ నిర్మాణానికి రూపాయలు 1.48 కోట్లుతో మొత్తం 5 కోట్ల 98 లక్షలతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పై సందర్భాన్ని పురస్కరించుకొని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ గురువారం ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీని హై స్కూల్ ను సందర్శించి ఈ సంతోషకరమైన విషయాన్ని విద్యార్థులతో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం అందించే విద్య నాణ్యతగా ఉండాలని దానికి నిదర్శనమే ఈ నిధుల మంజూరు అని ప్రభుత్వం పేద పిల్లల చదువు కోసం ఎంత శ్రద్ధా సక్తులతో పని చేస్తుందో దీనికి నిదర్శనం అని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జూనియర్ కళాశాల బాలికలకు హై స్కూల్ పిల్లలకు ప్రతి ఒక్కరికి స్వీట్ ల పంపిణీ 27 డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిందనీ. ఈ కార్యక్ర మంలో కాలేజీ ప్రిన్సిపల్ శరదాధృతి, హై స్కూల్ హెడ్మాస్టర్ అశోక్ కుమార్, పిల్లల తల్లిదండ్రులు బండి సుజాత, వన్నాల సుమలత, షాబాద్ లావణ్య, మరియు చెమ్మల సాగర్, వంశీ, చెలుకల రాజు, శ్రీకాంత్, కాలేజీ లెక్చరర్స్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్త మల్లికార్జున్‌కు పరామర్శ

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**

ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్త బానోత్ మల్లికార్జున్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. బిఆర్ఎస్ కార్యకర్త బానోతు మల్లికార్జున్ పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై తక్షణం చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసులు తక్షణం చర్యలు తీసుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బానోత్ రవి, ముత్యాల అప్పారావు, మహర్షి కొల్లిపర తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కేక్ కట్ చేసిన మండవ చంద్రయ్య**

**మునగాల ప్రతినిధి, నీలగిరివార్త:**



మునగాల మండలపరిధిలోని కలకోవ గ్రామంలోబుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య కేక్ కట్ చేసి కలకోవ గ్రామం ప్రజలకు మరియు మునగాల మండల పరిసర ప్రాంత ప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా మండవ చంద్రయ్య మాట్లాడుతూ, 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అరులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత వహించాలని, ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి మండవ సత్యనారాయణ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పనస పెద్ద శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస చిన్న శ్రీను, పల్లె శ్రీరాములు, సురభి మోహన్ రావు, వడిగ కనకయ్య, చిర్రా గురవయ్య, తుమ్మల వెంకటేశం, మండవ సతీష్, మండవ అరుణా, మండవ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు సర్కారు ప్రోత్సాహం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త :**



గురువారం హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో శా- సనసభ్యులు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ప్రోత్సహించడం ద్వారా ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి బలోపేతం చెందడం జరుగుతుందని ఆయన అన్నారు పరకాల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయటం, మహిళా సంఘాల ద్వారా ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ కేంద్రాలను గుర్తించడం, మరియు ప్రతి మండలంలో 350 మంది గుర్తించి వారికి టైలరింగ్ తర్ఫీదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీటికి ఉయ్ (ఉమన్ ఇంటర్ పెన్యూర్) హబ్ సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తులు వస్తువులకు దేశీయ మరియు విదేశీ మార్కెట్లో విక్రయించే విధంగా చర్యలు చేపడితే మంచి ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు. ఇదే దిశలో నేడు వారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను మరింత మెరుగు దిద్దే విధంగా మె- రుగైన శిక్షణ ఇచ్చే విధంగా డిఆర్డిఏ మెప్మా మరియు పరిశ్రమల శాఖ తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విదేశీ మార్కెట్లో ఉత్పత్తులు విక్రయించడం విక్రయించే విధంగా చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ మేరకు వస- స్తువులు తయారు చేసే విధంగా వారికి నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వాలని తద్వారా వారి ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలరని అభిలాషించారు. ఉయ్ హబ్ సీ.ఈ.ఓ సీత మాట్లాడుతూ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఉయ్ హబ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. మహిళలు ఇప్పుడు చేస్తున్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటం, కొత్త రంగాలలో గుర్తించి వాటికి సంబంధించి తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవి, డి.ఆర్.ఓ గణేష్, హనుమకొండ ఆర్.డి.ఓ నారాయణ, హనుమకొండ డి.ఆర్.డి.ఓ శ్రీను, వరంగల్ డి.ఆర్.డి.ఓ కౌసల్యదేవి, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీపీని కలిసిన జనగామ ఏఎస్పీ

**వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త :**

జనగామ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పండరి చేతన్ నితిన్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛాలను అందజేశా- రు. మహారాష్ట్ర కు చెందిన పండరి చేతన్ నితిన్ కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి 2022 సంవత్సరంలో ఐపిఎస్ కు ఎంపికై, గత ఏడాది శిక్షణ పూర్తి చేసుకొని ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో విధులు నిర్వహిస్తు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జనగామ ఏ.ఎస్పీ గా పండరి చేతన్ నితిన్ నిన్నటి రోజున బాధ్యతలు చేపట్టారు.

# శ్మశానవాటిక సమస్యలు పరిష్కరించాలి

**మునగాల ఎమ్మార్పీఎస్ నేత గుడిపాటి కనకయ్య**



**మునగాల ప్రతినిధి, నీలగిరివార్త:** శ్మశాన వాటిక ప్రాంతంలో చెట్లు విస్తరించడం వల్ల చనిపోయిన వారి ఖనన ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవు- తుండగా, ఈసమస్యను పంచాయతీ కార్యదర్శి దేవరం శ్వేత, కి వివరించడం జరిగింది.. పంచాయతీకార్యదర్శి దేవరం శ్వేతా, ఈసమస్యపై వెంటనే స్పందించి, అక్కడి కంపచెట్లను తొలగించేందుకు తగినచర్యలుతీసుకుంటామని హామీఇచ్చారు. ఈసందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ దొంతిరెడ్డి సులోచన, మాజీ మండల ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య (పెద్ద)మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి 85 లక్షలు

- మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- కృతజ్ఞతలు తెలియజేసిన మండల నాయకులు

**నీలగిరివార్త, పాలకీడు:**



సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు జనవరి 24 -2025 నుండి ప్రారంభం కానున్నాయ్ ఈ సందర్భంగా గత సంవత్సరం 2024 ఉర్సు ఉత్సవాలకు విచ్చేసి నాడు వాగ్దానం చేసిన విధంగా జాన్ పహాడ్ దర్గా అభివృద్ధికి రూ 85 లక్షల రూపాయలు రాష్ట్ర భారీ నీటిపా- రుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తన నియోజకవర్గ నిధుల నుండి మంజూరు చేశారు ఈ అభివృద్ధి పనులు ఈ నెల జనవరి 24 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ రోజు జనపహాడ్ దర్గాలో పూజలు చేసి పనులు ప్రారంభించినారు దర్గా అభివృద్ధికి 85 లక్షలు మంజూరు చేసినందుకు గాను మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయకులు మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పనుల్లో నాణ్యత పాటించాలి

**ఎమ్మెల్యే ధన్‌పాల్ గుప్త**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(సుందర్), నీలగిరివార్త:**



నిజామాబాద్ నగరంలో అమృత్ 2 పథకం కింద నిజామాబాద్ నగరంలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మ్యాన్ హెూల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. వాటర్ వర్క్స్, వాటర్ ట్యాంకుల నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని తెలిపారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పబ్లిక్ హెల్త్ అధికారులు అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే ధన్ పాల్ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమృత్ 2 నిధులతో చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. అమ్మ వెంచర్ లో బ్రిడ్జ్ నిర్మాణం అయినప్పటికీ చిన్న చిన్న మైనర్ వర్క్స్ ఉండటంతో ప్రారంభానికి నోచుకోపోవడంపై అసహనం వ్యక్తం చేసారు త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. టీయూఎఫ్ఐడీసీ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 60 కోట్లు, డివిజన్ కి రూ. 1 కోటి నిధులతో త్వరతగతిన టెండరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావసరాలకు అనుగుణంగా చేపట్టే పనులు అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ తిరుపతి రెడ్డి, డీఈ నగేష్, సిబ్బంది ఏఈఈ లు తదితరులు పాల్గొన్నారు.




# సివిల్ సప్లై హమాలీల సమ్మె

**దేవరకొండ, నీలగిరివార్త :**

తెలంగాణ వ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులకు న్యాయబద్ధంగా రావాల్సిన పెంచిన కూలీరేట్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఇటీవల 31న సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఇవ్వాల్సిన కూలీ రేట్ల పెంపు జరగాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు పూనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూషరాజు అంజి ,శివ, మహేష్, గణేష్, శ్రీశైలం, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపాలిటీ ఎదుట ఆందోళన

**మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (సుందర్), నీలగిరివార్త:**



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి.బాలరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని అలాగే 2 ఏరియర్స్ ఇవ్వాలని చెప్పి కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీలో దాదాపు 30 సంవత్సరాలు పైగా సానిటేషన్ నీటి సరఫరా ఎలక్ట్రిషన్ విభాగాలలో దాదాపు 380 మంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్నారు గత అక్టోబర్ నెల నుండి డిసెంబర్ వరకు మూడు నెలల వేతనాలు పారిశుధ్య కార్మికులకు రెండు నెలల వేతనాలు ఇవ్వాలని కానీ కార్మికులకు ఇప్పటివరకు కూడా వేతనాలు ఇవ్వకుండా బడ్జెట్ లేదంటున్నారు కార్మికులు అర్ధాకలితో అలమటించిపోతున్నారు విధులు నిర్వహిస్తున్న బీద కార్మికులకు పట్ల ఎలాంటి కనికరం లేక రెక్కడుతేనే గాని డొక్కాడని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని గతంలో కూడా అనేకమార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం బకాయిపడిన వేతనాలు వెంటనే చెల్లించాలని అలాగే మున్సిపల్ లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు స్కిల్ నాన్ స్కిల్డ్ కార్మికులకు కూడా వేతనాలు ఒకే విధంగా ఇస్తున్నారు అని వారన్నారు అదేవిధంగా గ్రూపుల ద్వారా కాకుండా కార్మికుల అకౌంట్లో డబ్బులు వచ్చే విధంగా చేయాల నీ అలాగే అందరికీ పని చెప్పే విధంగా ఉండాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని లేకుంటే విధి లేని పరిస్థితులలో మెరుపు సమ్మెకు వెళ్తామని ఏఐటీ యూసీగా డిమాండ్ చేస్తున్నాం. కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం 2021 లో తీసుకొచ్చిన జీవో నెంబర్ 60 అమలు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ దశరథ్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు రాజిరెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి రాజు ఆర్ లక్ష్మణ్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శూన్యంపహాడ్‌లో బోర్‌బావి !

**మండల కాంగ్రెస్ నేత నిమానాయక్ ఉదారత**

**నీలగిరివార్త, పాలకీడు:**



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని శూన్యంపహాడ్‌లోని ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామావత్ నీమా నాయక్ తన స్వంత ఖర్చుతో బోర్ వేయించి మోటార్ ఏర్పాటుచేయాలని సంకల్పించి గురువారం బోర్ వేయించారు. గ్రామ ప్రజల అవసరాల కొరకు తన సొంత ఖర్చులతో బోరు వేయించిన నిమా నాయక్ ని మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద కాపు భీమా నాయక్ ,గోల్య ,బొడ్కామాజీ సర్పంచ్ బీక్యా ,మాజీ ఉపసర్పంచ్ లు చీన,పంతుల,రాము మరియు సొసైటీ డైరెక్టర్ శంకర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశ్య సీనియర్ పార్టీ నాయకులు కేశ్యా, దేశ్య,మీత్య, సర్మాన్, తవ్రియా, నంద,బిచ్చ, మిడత పల్లి వెంకటి,సైద మంజ్య శ్రీను , బాలు, సపవత్ రవి,కృష్ణ, మెకానిక్ బాబు,అశోక్,రామ ,నాగు,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**నీలగిరివార్త, సూర్యాపేట:**



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలి, , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ వేములకొండ పద్మ, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆలటి మాణిక్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి రాజు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకన్న,అరుణ్ కుమార్, చెంచల నిఖిల్,ఊట్కూరి దివ్య,గడ్డం శిరీష,నరేంద్రుని శ్రీధర్,కృష్ణమూర్తి,వీరబోయిన సతీష్,కొండూరు మహేష్, ఇజ్రార్,సాజిద్ నీడ్స్, షాదం దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోవిందమాల మండల పూజ

**నీలగిరివార్త, సూర్యాపేట:**



జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు మరియు అర్చక బృందం స్వామివారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం పాలు, పెరుగు, తేనె నెయ్యి, పంచ్లరసాలు,శుద్ధోదకం, గంధోదకం, పుష్పోదకం, ఫలోదకములతో, ధూప దీపాలతో ఘనంగా మండల పూజ నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అభిషేక మండపంలో అలంకరించి అభిషేకించి పది రకాల పూలతో పండ్లతో అర్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరిచరణ్ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, గోవింద మాల భక్తులు శ్రీనివాస్, నాగరాజు, చంద్రశేఖర్,రమేష్, బూర నాగరాజు, బూడిద శేఖర్, వెంకటాచారి,ఫణి కుమార్, ఆండాలు గోష్టి,వికాస తరంగిణి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నీలగిరివార్త, హుజూర్‌నగర్ రూరల్ :**



హుజూర్ నగర్ బ్రహ్మకుమారిస్ మఠంలో బ్రహ్మకుమారిస్ క్యాలెండర్‌ను వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ కుమారీలు అనేది 1930లలో హైదరాబాద్, సింధ్‌లో ఉద్భవించిన ఒక ఆధ్యాత్మిక ఉద్యమం అని, లేఖరాజ్ కృపలానీచే స్థాపించబడిన ఈ సంస్థ, జాతి, జాతీయత, మతం మరియు లింగంతో సహా మానవ శరీరంతో ముడిపడి ఉన్న లేబుల్‌లకు అతీతంగా ముందుకు వెళ్లడం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుందని,ఇది ఆత్మలుగా గుర్తింపు అనే భావనను తెలియజేస్తుందనీ, శరీరాల కంటే వారు "ఆత్మ-స్పృహ"గా సూచించే దాని చుట్టూ కేంద్రీకృతమై ప్రపంచ సంస్కృతిని స్థాపించడం దీని లక్ష్యం. ఈ సంస్థలోని సభ్యులు అన్ని ఆత్మలు స్వభావరీత్యా మంచివారని మరియు భగవంతుడు అన్ని మంచితనాలకు మూలమని నమ్ముతారు, ఆధ్యాత్మిక చింతనకు బ్రహ్మకుమారీలకు మించినది లేదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ సంఘ సభ్యులు గుడిపాటి అనిల్, పోలిశెట్టి యాదగిరి, సంగేపు మాల్యాద్రి నాయకులు దొంగరి మంగమ్మ వీరారెడ్డి, వెలిదండ వీరారెడ్డి సులువ చంద్రశేఖర్ పగిడి నాగేంద్రబాబు, పార సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన నాయకుడు ఏబీ బర్ధన్

**రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్**



**నీలగిరివార్త, హుజూర్‌నగర్ రూరల్ :** దేశంలో సంకీర్ణ రాజకీయాలను సమర్థవంతంగా నడిపిన నాయకుడు ఏబి బర్ధన్ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. హుజూర్ నగర్ లో మాజీ సిపిఐ జాతీయ కార్యదర్శి ఏబి బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజకీయాల్లో కురువృద్ధుడుగా పేరు పొందిన నాయకుడు బర్ధన్ అన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన పోషించిన పాత్రను సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, జక్కుల శ్రీను, జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో మల్కాపూర్‌కు గోదావరి జలాలు

**స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం**

**వరంగల్‌బ్యూరో, నీలగిరివార్త :**



నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే మీ అందరి ఆశీర్వాదం ఉండాలి.మల్లన్న గండి నుండి మల్కాపూర్ గ్రామానికి 6నెలలలో గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలకు నీరు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఇందుకు సంబందించిన పంపు హౌస్, పైప్ లైన్ పనులను వారం రోజుల్లోనే ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధిపై గ్రామస్తులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, అభివృద్ధి పనులను గ్రామస్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 30ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తున్నాని తెలిపారు. నూతన సంవత్సరం 2025లో మొట్ట మొదటి కార్యక్రమం మల్కాపూర్ గ్రామస్తులతోనే అని ఇది శుభ సూచకమని అన్నారు. మల్కాపూర్ గ్రామం గొప్ప రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం, విభిన్న ఆలోచనలు, అభిప్రాయాలు, విధానాలు కలగలిసిన గ్రామం అందుకే మీ అందరితో అభిప్రాయాలు పంచుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి దోహదపాడుతాయని మల్కాపూర్ గ్రామానికి వచ్చాను. 15ఏళ్ల తర్వాత కూడా నాపై నమ్మకంతో మళ్ళీ నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎన్ని చేసిన, ఎంత చేసిన తక్కువేనని వారి ఋణం తీర్చుకోలేనిదని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని, అవినీతి అక్రమాలకు దూరంగా పని చేస్తానే తప్ప ఎవరి దగ్గర రూపాయి ఆశించనని వెల్లడించారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి జరిగింది అని చెప్పుకునే విధంగానే పని చేస్తానని స్పష్టం చేశారు. ముఖాముఖీ కార్యక్రమంలో గ్రామస్తులు తెలిపిన 12ప్రధాన పనులలో 6పనులను ఈ ఏడాదిలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. 1) మల్లన్న గండి నుండి మల్కాపూర్ గ్రామానికి వచ్చే వానాకాలంలోగ గోదావరి జలాలు అందిస్తానని అన్నారు. దానికి సంబందించిన పంపు హౌస్, పైప్ లైన్ పనులను నాలుగు రోజులలోనే ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. 2) మల్కాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. 3) మల్కాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24గంటలు పని చేసే విధంగా సంబంధిత అధికాతులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 4) అసంపూర్తిగా ఉన్న మహిళా కమ్యూనిటీ హాల్ పనులను ఎంపీ నిధులతో పూర్తి చేస్తానని తెలిపారు.5) 1000 మీటర్ల సిసి రోడ్డు కావాలని అడిగారని కానీ ఒకేసారి 1000 మీటర్ల సిసి వేయలేనని ఈ ఏడాది 500మీటర్ల సిసి రోడ్డు పూర్తి చేస్తానని దానికి సంబందించిన పనుల వివరాలను అందించాలని తెలిపారు. 6) మల్కాపూర్ గ్రామానికి ఈ సంవత్సరం 100ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని అన్నారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా 100మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని తెలిపారు.. మిగతా పనులను కూడా సంబంధిత అధికారులతో అంచనాలు సిద్ధం చేయించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసుకుందామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో నియోజకవర్గంలో పర్యటించానున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం స్పెషల్ ఫండ్స్ ఇస్తానన్నారని ఆ నిధులతో వీలైనంత తొందరలోనే చెప్పిన పనులను పూర్తి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతుందని, ఈ ఏడాదిలో ఆర్థిక పరమైన సంక్షోబాలు ఎన్ని ఎదురైనా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్తుందని అన్నారు. రానున్న నాలుగు ఏళ్ళు విజయవంతంగా ముందుకు వెళ్లేందుకు మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం మాములు విషయం కాదని, ఇది ఒక్క తెలంగాణలో, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం అయిందని వివరించారు. వ్యవసాయం చేసుకునే రైతులకు సంక్రాతి లోగ రైతు భరోసా అందించనున్నట్లు అలాగే ఈ జనవరిలోనే వ్యవసాయ కూలీలకు 6వేల ఆర్థిక సహాయాన్ని కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతి కేసులలో ఇరుక్కుపోయిందని అన్నారు. నిజంగా నీతిమంతులే అయితే తెలంగాణ రాష్ట్రంలో ఒక్క కల్వకుంట్ల కుటుంబం పైనే ఎందుకు ఇన్ని అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించారు. 2014 ముందు వాళ్ళ ఆస్తులు ఎన్ని.... ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో తెలపాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో బయట పెట్టాలని సవాల్ విసిరారు. అవినీతికి పాల్పడినవాళ్ళు, ధరణి దుర్వినియోగం చేసిన వాళ్ళు, దళిత బందులో కమిషన్లు తీసుకున్న వాళు ళ, నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడినవాళ్ళు ఈ రోజు నీతులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. పని లేని, పస లేని, ప్రజల్లో లేని వాళ్ళ విమర్శలు పట్టించుకోవద్దని అన్నారు. రానున్న నాలుగు ఏళ్ళు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలంటే దానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య.**

**నీలగిరివార్త, కొండమల్లెపల్లి:**





అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఉపాధి హామీకి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలశీతల కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారి ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు . లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ముఖ్యంగా భూమిలేని వ్యవసాయ కార్మిక లకు ఉపాధి హామీలో వంద రోజులు పొందిన వారై ఉండాలి. ఆధార్ కార్డు భూమి పట్టా పాస్ బుక్ ఆధారంగా 12 వేల రూపాయల పథకానికి ఎంపిక చేయబోతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. దీని మూలంగా వ్యవసాయ కార్మికుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటుంది ఇలాంటి పరిస్థితుల్లో విధివిధానాలు రూపొందించి స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుండి, ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ 12 రూపాయలు ఇవ్వాలి లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలని కోరుతున్నాము. లబ్ధిదారులను కుదించే చర్యలకు స్వస్తి చెప్పి రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది భూమిలేని పేదలు ఉన్నారని అందులో కేవలం 10 లక్షల మందికి సరిపోను బడ్జెట్లో 1200 కోట్లు కేటాయించారు మొదటి విడతలు 600 కోట్లు ఇచ్చి రెండో విడతలు మిగిలిన డబ్బు ఇస్తామంటున్నారు. మొత్తం లబ్ధిదారులకు ఇస్తే 4800 కోట్లు అవుతుందని ఈ మొత్తం డబ్బును కేటాయించి లబ్ధిదారులకు పరిహారం అందించే విధంగా చూడాలని ఆయన అన్నారు ఉపాధి హామీలో కనీస వేతనాలు అమలు జరగటం లేదు, సకాలంలో వేతనాలు చెల్లించడం లేదు, పనులు కల్పించడం లేదు, పని ప్రదేశాల్లో సౌకర్యాలు లేవు, కొత్త జాబ్ కార్డులు ఇవ్వలేదు, ఉన్న జాబు కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కువగా ఉండి పని దినాలు తక్కువ పొందుతున్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ పెరిగింది భూమిలేని పేదలు వలసలు పోతు పనులు చేసుకుని, జీవనాన్ని కొనసాగిస్తున్నారని, తెలియజేశారు ఉపాధి హామీ పథకానికి వంద రోజులకు లింకు పెట్టి లబ్ధిదారుల ఎంపిక విధానంలోనే లోబోయిష్టంగా ఉన్నదని ఆధార్ బ్యాంకు అకౌంట్ కు ఆన్లైన్ మాస్టర్ కు లింకు పెట్టి చాలామంది పేదలను పనికి దూరం చేస్తున్న దుస్థితి నెలకొన్నదని విమర్శించారు. అలాగే ఒంటరి మహిళలు వికలాంగుల గ్రూపులకు పని కల్పించడం లేదు ఉపాధి హామీని బలహీనంగా అమలుపరుస్తూ 12 వేల రూపాయలకు లబ్ధిదారుల ఎంపిక లింకు చేయడం అంటేనే లబ్ధిదారులను కుదించడం అని అర్థమవుతుందని ఒంటరి మహిళలకు వికలాంగులను ఈ పథకానికి దూరం చేయడమే ఉపాధి హామీలు యావరేజ్ పని దినాలు 40 రోజులు మాత్రమే ఉన్నాయని పేద వ్యవసాయ కార్మికులందరికీ ఉపాధితో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, జిల్లా కమిటీ సభ్యులు పోలే యాదయ్య, మండలి లక్ష్మమ్మ, వెంకటయ్య కూన్రెడ్డి వెంకటేశ్వర్లు. సిపిఎం మల్లేపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు కే చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్, ఐద్వా సంఘం మండల కార్యదర్శి తంగిరాల సైదమ్మ, రైతు సంఘం నాయకులు కావాలి కృష్ణయ్య, ఆర్ సత్యనారాయణ చారి, గిరిజన సంఘం నాయకులు ఎం చందు నాయక్, రాము నాయక్, కొర్ర దినేష్, చరణ్ నాయక్, కెవిపిఎస్ నాయకులు ఏర్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు మంచిపేరు తేవాలి

**అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (సుందర్), నీలగిరివార్త:**



నూతన సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగుల సమిష్టి కృషితో జిల్లాకు మంచిపేరు ఘటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా విషెస్ తెలిపే కార్యక్రమాన్ని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, జిల్లాను అన్ని రంగాల్లో ప్రప్రథమంగా నిలిపేందుకు ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలని అన్నారు. గత 2024 సంవత్సరంలో ఉద్యోగుల సహకారంతో మంచిపేరు సంపాదించామని, అదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో ప్రతిభను సంపాదించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుచుటలో ప్రతీ ఉద్యోగి భాగస్వాములు కావాలని అన్నారు. దాదాపు ఒక వెయ్యి కోట్ల రూపాయలతో వరి ధాన్యం సేకరణలో రాష్ట్రంలోనే రెండవ స్థానం నిలిచ్చామని , రబీలో కూడా వరి సేకరించి ప్రథమంలో నిలవాలని అన్నారు. సన్న వరి కొనుగోళ్లలో క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ చెల్లించి 50 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. గత సంవత్సరం అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు చేపట్టి నాణ్యమైన వసతి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని, అట్టి చర్యల వలన విద్యార్థులకు నాణ్యమైన శుభ్రమైన రుచికరమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర పర్యటనలో వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు తనిఖీ చేయాలని అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు. అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రానున్న ఎన్నికల్లో, పథకాల అమలులో త్రికరణ శుద్ధిగా పనిచేయాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అమలు పరచాలని అన్నారు. కలెక్టర్ నేతృత్వంలో ఉద్యోగులు సమిష్టి బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ బాధ్యతను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందనీ గుర్తు చేసారు. ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించామని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రవాణా శాఖ వారిచే తయారు చేసిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బ్లాంకెట్ లు అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఒ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారుల సంఘం ప్రతినిధులు, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి, నీలగిరివార్త :**




ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లిలోని రాజకీయ అంశాలపై కొద్దిసేపు ముచ్చటించినట్లుగా ఆయన వెల్లడించారు. బీసీ ఉద్యమంలో ముందుండి పోరాడాలని, పార్టీ కూడా అదే స్ఫూర్తితో పని చేస్తుందని ఎమ్మెల్సీ కవిత సూచించారన్నారు. తెలంగాణలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందన్న విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా కృషి చేయాలని కోరినట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఏడాది రేవంత్ పాలనలో ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని రేవంత్ చూశారన్నారు. చివరికి కేసీఆర్ మొదలు పెట్టిన పనులను చేస్తున్నారని వెల్లడించారు. శామీర్ పేట్, మేడ్చల్ మార్గాలలో మెట్రోను విస్తరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో కేసీఆర్ చేసిన మంచి పనులు చెడిపినా చెడిపోవని, వాటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.



## ఆది శ్రీనివాస్‌ను కలిసిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు

**నీలగిరివార్త, వేములవాడ ప్రతినిధి :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపి మాకు రెగ్యులర్ చేయాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు నీ కోరారు ప్రభుత్వం ఏర్పడగానే హామీ ఇచ్చిన ప్రకారం రెగ్యులర్ చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్గా చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో కేజీబీవి స్పెషల్ ఆఫీసర్లు పావని శకుంతల కల్పన శిరీష పద్మ వసంత స్వప్న అజంతా వనిత లింగవ్వ శ్యామల స్వప్న ఇందిర సిబ్బంది అన్ని విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు సిఆర్పిలు రాంప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి మార్కెట్ డైరెక్టర్‌గా వలపిశెట్టి

**షబ్బీర్ అలీ కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీరాజ్యం**

**నీలగిరివార్త, జిల్లా ప్రతినిధి (సుందర్) :**

కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వలిపిశెట్టి లక్ష్మి రాజ్యం గుప్తాను, దోమకొండ శ్రీనివాస్ గుప్తాను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదరులు షబ్బీర్ అలీ , డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ కు, నాయకులు నయీమ్ భాయ్ , జిల్లా యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు ఇలియాజ్ వలపుశెట్టి లక్ష్మీరాజ్యం , దోమకొండ శ్రీనివాస్‌కు ధన్యవాదములు తెలియజేశారు.





## కామారెడ్డి డీఎస్పీ బదిలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(సుందర్), నీలగిరివార్త:**

కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ ఉత్తర్వులు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 20న కామారెడ్డి డిఎస్పీగా నాగేశ్వర్ రావు బాధ్యతలు చేపట్టారు. 10 నెలల పాటు ఆయన కామారెడ్డిలో విధులు నిర్వర్తించారు. కాగా నాగేశ్వ ర్ రావు జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి పోస్టింగ్ ఎక్కడ ఇస్తారనేది ఇంకా తెలియరాలేదు. అయితే అడిషనల్ ఎస్పీగా కొత్తగా వచ్చిన చైతన్య రెడ్డి కామారెడ్డి డిఎస్పీగా వ్యవహరించనున్నట్టు సమాచారం.



# అంకితభావంతో పనిచేయాలి

## సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** సింగరేణి సంస్థలో ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్ కు మొదటి ప్రాధానం ఇవ్వాలని, పని గంటలను మెరుగుపరచుకోవాలని ఉద్యోగులకు సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ వేదికగా అధినేత ఎన్.బలరామ్ మాట్లాడారు. సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస-్తున్నాయని గుర్తుచేశారు. మనల్ని ఉన్నత స్థాయి-ిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన ఎనిమిది గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిసా-ధయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఎ సోలార్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో జీఎం దేవేందర్



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.ఎం కార్యాలయ ఉన్నత అధికారులకు సిబ్బందికి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో ఇంకా ఎక్కువ కృషిచేసి సంస్థ ప్రగతికి అందరూ దోహద పడాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జి.ఎం కార్యాలయ ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పత్రాలను అందచేసా-రు. ఈ కార్యక్రమంలో జి.ఎం సేఫ్టీ రఘు కుమార్, ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారయణ, సి.ఎం.ఓ ఏ.ఐ అధ్యక్షులు రవి, ఏరియాస్ సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, డీ.జీ.ఎం ఇ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీ.జీ.ఎం ఐ.డి రాజన్న, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఏరియా సర్వే ఆఫీసర్ బందోపాధ్యాయ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదిర్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, పర్చేస్ అదికారి బాబు, సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డివైపిఎం ఆసిఫ్, జి.ఎం కార్యాలయ ఉన్నత స్థాయి అధికారులు, జి.ఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అజీమ్ మహమ్మద్ పుట్టినరోజు వేడుకలు

**దేవరకొండ, నీలగిరివార్త :** కొల్లాపూర్ పట్టణంలో స్థానిక విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ మహమ్మద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ మహమ్మద్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వృద్ధమాతలకు శీతాకాల స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని వారన్నారు. పుట్టినరోజు సందర్భంగా వృద్ధమాతల ఆశీర్వాదాలు గొప్ప విషయమని వారి సమక్షంలో ఈ పుట్టినరోజుకు వేడుకలు సభ్యులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్ కార్యవర్గ సభ్యులు సుకుమార్ ప్రకాష్ మైనుద్దీన్ వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

## రెండు విడతల్లో 3,41,313 మంది నమోదు

**నిజామాబాద్ - నీలగిరివార్త :** ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హర్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్ధిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.



# ఓ గొప్ప మార్గదర్శకున్ని కోల్పోయాం


## కన్వీనర్ షేక్ ఖాసీంసా

**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**





భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ డిసెంబర్ 26వ తేదీన కన్నుమూశారు. 92 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచిన మాజీ ప్రధాని మృతి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నాడు ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ " షేక్ ఖాసింసా " నేతృత్వంలో మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ కు సంతాప దినాలు పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా నేతలంతా డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముందుగా సభాధ్యక్షులు మండల కన్వీనర్ ' షేక్ ఖాసింసా ' మాట్లాడుతూ దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడిగా తన విద్వత్తును ప్రదర్శించారని కొనియాడారు. మితభాషిగా, అత్యంత సౌమ్యుడిగా జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థితప్రజ్ఞత కలిగిన నేతగా, భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటుగా ఆయన పేర్కొన్నారు. తదుపరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి " షేక్ అబ్దుల్ ఖలీల్ " మాట్లాడుతూ దేశ తొలి సిక్కు ప్రధానిగా.. నెహ్రూ తర్వాత ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యాక మళ్లీ ప్రధాని పదవి చేపట్టిన తొలి నేతగా..దేశ ప్రధానిగా మైనార్టీల సంక్షేమానికి పెద్ద పేట వేసిన ఆదర్శ దేశ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణ వార్త తనను మరింతగా బాధను మిగిల్చిందన్నారు. ఆయన మృతి దేశ ముస్లిం మైనార్టీలకు తీర్చలేని లోటన్నారు. తదుపరి సీనియర్ నాయకులు కొట్టూరు కొండయ్య మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను "వివేకం, గొప్పతనం మరియు వినయం యొక్క ప్రతిరూపం" అని కొనియాడరు. మరియు అతని మరణం దేశానికి తీరన్ని నష్టంగా అభివర్ణించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ ఆర్గనైజేషన్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఖ్యాతి పొందిన ఆర్థికవేత్త, ప్రగాఢమైన వినయం కలిగిన రాజనీతిజ్ఞుడు మరియు భారతదేశ ఆర్థిక సరళీకరణ యొక్క రూపశిల్పిగా దివంగత నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎంతో చక్కగా తన బాధ్యతలను నిర్వచించారంటూ ఆయన కొనియాడారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు 'దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి' మాట్లాడుతూ దేశ ప్రధానిగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో అభిమానులను సంపాదించుకున్నటువంటి గొప్ప జ్ఞాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ అంటూ ఆయన కొనియాడారు. చివరగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు " పోలు మరియమ్మ " మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంధి పలకడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారన్ని, ఆయన సేవలు దేశానికే మార్గనిర్దేశకులంటూ ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఓబిసి అధ్యక్షులు మేకల శ్రీనివాసులు యాదవ్, మేంద్రగుత్తి శకుంతల, గార్లపాటి తిరుమలయ్య, గార్లపాటి మరియమ్మ, గోగంటి ప్రభాకరరెడ్డి, మండ్ల పెద్ద కాశయ్య, ఒచికు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు ఏర్పాటు కోసం మంత్రి పొన్నంకు వినతి

**ఎల్కతుర్తి, నీలగిరివార్త ప్రతినిధి :** ఎల్కతుర్తి మండలంలో కొత్త మున్సిఫ్ కోర్టు ఏర్పాటు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన న్యాయవాదులు, అనంతరం ఎల్కతుర్తి లో కోర్టు మంజూరు కొరకు గత ప్రభుత్వంలో ఉన్న పాలకులకు వినతి పత్రము అందజేయడం జరిగిందని గత ప్రభుత్వంలో కొత్త కోర్టులు వివిధ ప్రాంతాలలో మంజూరు జరిగిన ఎల్కతుర్తి లో కోర్టు ఏర్పాటుకు అవకాశాలు ఉన్న కూడా జాప్య వివక్షత జరిగినదని ఇటీవల హనుమకొండ జిల్లా కోర్టుకి రెండు అదనపు మున్సిప్ కోర్టులు మంజూరు అయినవి కావున ఎల్కతుర్తి మండలంలో ఎల్కతుర్తి కమలాపూర్ భీమదేవరపల్లి వంగర వేలేరు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధి కక్షిదారులకి ఎల్కతుర్తి మండలం సమీపంలో ఉన్నందున ఎల్కతుర్తి మండలంలో కోర్టు ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కి వివరించారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక నాగరాజ్ పంజాల సమ్మయ్య బండి కళాధర్ వేముల రమేష్ బోనగిరి కుమారస్వామి గడ్డం విష్ణువర్ధన్ గడ్డం సంజీవ్ కలకోటి మహేందర్ గుంటి హరిహరన్ కొంగరి రాజేందర్ ఎస్.కె ప్రదీప్ ఎర్రగొల్ల రమేష్ మడపాక సందీప్ షికా జేమ్స్ పుల్ల సత్యనారాయణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా కేంద్ర ప్రభుత్వం

- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై హర్షం
- వికారాబాద్ బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్

**నీలగిరివార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గతంలో 6వేల రూపాయలు ఉన్న పి ఎమ్ కిసాన్ సమ్మాన్ నిధిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నూతన సంవత్సరం కానుకగా 10 వేల రూపా-యలకు పెంచడం హర్షనీయం అని బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి హర్షం వ్యక్తం చేశా-రు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల పట్ల నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వకి ఉన్న గౌరవానికి ఇది నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతు భరోసా పెంచుతాం అని కాలక్షేపం చేస్తూ రైతులను మోసం చేస్తుంది అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు కావాలని రైతులకు వ్యతిరేఖంగా కేంద్రం పనిచేస్తుందని పని గట్టుకుని ప్రచారం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 10000 రూపాయలు పెంచడం. ఈ నిర్ణయం ఇది వారికి చెంప పెట్టని అన్నారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలను రైతుల కోసం కేంద్రం ప్రభుత్వం రూపొందిస్తున్నదని ఆయన అన్నారు. దేశం కోసం పని చేసే రైతులకు సైనికులకు ప్రధాని మోడీ అండగా ఉంటారని తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.



# శేరిలింగంపల్లిలో ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి, నీలగిరివార్త :** మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలో గల వెంకటాద్రి కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమ-యంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి, అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు ఉమా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారితో ప్రతిజ్ఞ

## ట్రాఫిక్ ఎస్ఐ మహేష్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(సుందర్), నీలగిరివార్త:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టణ సిఐ చంద్రశ-ేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది మరియు ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వారందరితో మరోసారి తాగి వాహనం నడుపకుండా ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ దండే విఠల్.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే, ఆడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.





# కొత్త సంవత్సరం శుభాకాంక్షలు

**హయత్‌నగర్, నీలగిరివార్త :** నూతన సంవత్సరం నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి లను గురువారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, కౌన్సిలర్ లు సిద్దెంకి కృష్ణా రెడ్డి, వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, పసుల రాజేందర్, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి ,మోతే మణెమ్మ రామలింగం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .